క్లుప్తంగా

మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మనూరు(నారాయణఖేడ్): మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మనూరు మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొంగరిజయశ్రీమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ పుష్పాబాయి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు రాములు, సర్పంచ్ శివాజీరావు, ఏపీఎం వంశీకృష్ణా పాల్గొన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న జెడ్పీటీసీ

జిన్నారం(పటాన్‌చెరు): అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని గుమ్మడిదల జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్, ఎంపీపీ ప్రవీణ అన్నారు. గుమ్మడిదలలో లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం జెడ్పీటీసీ సభ్యుడు, ఎంపీపీలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ఉపయేగపడే పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, ఆర్‌ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామాలయ నూతన కమిటీ ఎన్నిక



ఎన్నుకున్న నూతన కమిటీ

జిన్నారం(పటాన్‌చెరు): మంగంపేటలో రామాలయానికి సంబంధించిన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పంబాల గణేశ్, వైస్ చైర్మన్‌గా మహేందర్, ప్రధాన కార్యదర్శిగా రామ్మూర్తి, కోశాధికారిగా సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు గణేశ్ పేర్కొన్నారు.


'రావూస్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి'



డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న చంద్రమోహన్ చారి

కొండాపూర్(సంగారెడ్డి): మల్కాపూర్‌లోని రావూస్ స్కూల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ చారి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో డీఈఓ రాజేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావూస్ పాఠశాలలో విద్యాహక్కు చట్టం అమలు కావడం లేదని, ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తునారని వినతిపత్రంలో ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ



నారాయణఖేడ్: పరామర్శిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

నారాయణఖేడ్: నిజాంపేట్ మండలం నాగ్ధర్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు బి.వెంకటేశం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కేంద్ర ఆహార సంస్థ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ బుధవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యపరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట పెద్దశంకరంపేట మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు రమేశ్, మహంకాళీ కృష్ణమూర్తి, సిద్ధు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి



పట్టా సర్టిఫికెట్లను అంతదుకున్న రైతులతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయని వాటిని పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. క్వారీ అనుమతులు లేకున్నా నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. బుధవారం ఎంపీపీ రవీందర్‌గౌడ్ అధ్యక్షతన జిన్నారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సభకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఆయా శాఖలకు సంబంధించిన నివేదికలను సభకు వివరించారు. జిన్నారం మండలానికి రూ.2.75కోట్ల డీఎస్‌ఎఫ్ నిధులు మంజూరైనట్లు ఎంపీపీ రవీందర్‌గౌడ్ తెలిపారు. గడ్డపోతారంలో పరిశ్రమలు నిబంధనలకు విరుద్ధంగా కాలుష్యాన్ని విడుదల చేస్తున్నాయని ఎంపీటీసీ సభ్యురాలు జానాబాయి అధికారులకు వివరించారు. ఖాజీపల్లిలో అనుమతులు లేకుండా క్వారీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, పనులు చేయొద్దని గ్రామ పంచాయతీ తీర్మానం చేసినా పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ సభ్యుడు భార్గవ్ చెప్పారు. ఊట్ల గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ మార్చేందుకు కాంట్రాక్టర్ రూ.లక్ష లంచం అడుగుతున్నారని వైస్ ఎంపీపీ గంగు రమేశ్ సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను సభ్యులు కోరారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ సభ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేశ్, డిప్యూటీ తహసీల్దార్ సతీష్ పాల్గొన్నారు.

రైతులకు పట్టాలు అందజేత

జిన్నారంలోని ఒకటి సర్వేనంబర్‌లో గల భూములను రైతులు హెచ్‌ఎండీఏకు అప్పజెప్పినందుకు 38మంది రైతులకు 600గజాల చొప్పున పట్టా సర్టిఫికేట్లను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అందజేశారు. జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీలు వెంకటేశంగౌడ్, లావణ్య పాల్గొన్నారు.

పరీక్షలకు అనుగుణంగా బస్సుల సమయాల్లో మార్పు



నారాయణఖేడ్: అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్న డీఎం

నారాయణఖేడ్: ఒంటిపూట బడులు ప్రారంభంతో పాటు ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల కోసం బస్సుల సమయాలను మార్పుతున్నట్లు ఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య తెలిపారు. ఆర్టీసీ డిపోలో బుధవారం అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, పరీక్షలకువెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా వివిధ గ్రామాల నుంచి నడుస్తున్న బస్సులు ఉదయం 8గంటలకల్లా సంబంధిత బడులకు చేరేలా, మధ్యాహ్నం 12.30గంటలకు తిరిగి సొంత గ్రామాలకు వెళ్లేలా బస్సుల సమయాలను మార్చామన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే డిపోనకు 94401 49896, మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండు 94410 71134 నెంబర్లకు ఫోన్‌చేసి తెలపాలని సూచించారు. అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజరు ప్రవీణ్‌కుమార్, కంట్రోలర్లు రాఘవులు, ప్రేమ్‌సింగ్, రవీందర్, దశరత్ పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తులకు చట్టబద్ధత కల్పించాలి



కరపత్రం విడుదల చేస్తున్న రైతు సంఘం నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): వ్యవసాయ ఉత్పత్తులకు చట్టబద్ధత కల్పించాలని ఏప్రిల్ 5న డిల్లీలో నిర్వహించబోయే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య పిలుపునిచ్చారు. తేర్పోల్లో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీకి నిధులు పెంచాలని, లేబర్ కోడ్ రద్దు చేయాలని, ఆహార భద్రత కొనసాగించాలనే డిమాండ్లతో మహాధర్నా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సుదర్శన్, రైతులు మాణయ్య, ఆంజనేయులు, అనంతయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గంగారంలో రైతు సదస్సు



చెక్కు అందజేస్తున్న బ్యాంకు అధికారులు

కొండాపూర్(సంగారెడ్డి): గంగారంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు అనంతసాగర్ శాఖ ఆధ్వర్యంలో రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ క్రాప్‌లోన్ తీసుకున్న ప్రతీ రైతు సంవత్సరం లోపు రెనివల్ చేసుకోవాలన్నారు. మొండి బకాయిలు ఎక్కువగా ఉంటే వడ్డీ ఎక్కువవుతుందన్నారు. ప్రతి రైతు బీమా సౌకర్యం చేసుకోవాలని, ఆర్‌డీ అకౌంట్స్ ఓపెన్ చేసుకొని ప్రతి నెల జమ పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్‌బీఐ అధికారి అలీ, ఆర్వో చంద్రశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ రవి కిరణ్, క్యాషియర్ హరీష్, బ్యాంకు మిత్ర ప్రవీణ్, సర్పంచి నర్సింలు, ఎంపీటీసీ కాంతయ్య, నర్సింహారెడ్డి, అంజిరెడ్డి, ఎల్లారెడ్డి, అంజయ్య గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



కొండాపూర్(సంగారెడ్డి): చెక్కు పంపిణీ చేస్తున్న చింతా ప్రభాకర్

సదాశివపేట(సంగారెడ్డి): సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం సదాశివపేట పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో 41 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు చౌదరిప్రకాష్, శ్రీనివాస్, విద్యాసాగర్‌రెడ్డి, ఇంద్రమోహన్‌గౌడ్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు మల్లన్న, పెద్దగొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, రైతుబంధు మండల అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పబ్బతి రత్నాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు సత్యనారాయణ, సునిత, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నవీన్, సర్పంచులు ఆరిఫోద్దీన్, ఏసయ్య, శేఖర్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డిలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో కొండాపూర్ మండలానికి సంబంధించిన చెక్కులను 31 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మావతిపాండురంగం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విట్టల్, మల్లెపల్లి ఎంపీటీసీ రాందాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రుక్మద్దీన్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్‌కాలనీలో మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెపల్లి లలితా సోమిరెడ్డి పెళ్లిరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ రాముల గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఏటా మల్లెపల్లి సోమిరెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్‌నగర్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్, బాలాజీ, శ్రీశైలం యాదవ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, శ్రీపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



కేక్ కట్ చేస్తున్న వడ్ల మహేశ్వరి

సదాశివపేట(సంగారెడ్డి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వార్డు కౌన్సిలర్ వడ్ల మహేశ్వరి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 8వ వార్డులో శ్రీసాయి స్లమ్ సమైక్య అధ్యక్షురాలు వరలక్ష్మీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు వార్డు కౌన్సిలర్ వడ్ల మహేశ్వరి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంసీ సువర్ణ, సీఓ రమాదేవి, టీఎల్‌ఎఫ్ అధ్యక్షురాలు కల్పన, భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీక్ ప్రభుత్వ నిర్వాకమే

మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ ప్రభుత్వ నిర్వాకమేనని బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నేత అనిల్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. బొల్లారంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ పరీక్షలను రాసేందుకు లక్షల సంఖ్యలో నిరుద్యోగులు సిద్ధమవుతుంటే పేపర్ లీక్ బాధాకరమన్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్, అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నేడు ముఖ్య కార్యకర్తల సమావేశం

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ తెలిపారు. బుధవారం జిన్నారంలో ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో కమిటీలను వేశామన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ హాజరవుతారని పేర్కొన్నారు.

◆ వేగంగా దేవాలయ నిర్మాణ పనులు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలోని నల్లపోచమ్మ దేవాలయ పునర్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. బుధవారం మాజీఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లింగం తదితరులు పనులను పరిశీలించారు. దేవాలయ నిర్మాణానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డితో పాటు దాతలకు శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

◆ మగ్గం వర్కులో మహిళలకు ఉచిత శిక్షణ

సంగారెడ్డి టౌన్: మహిళలకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా మగ్గం వర్కులో ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి కల్పన డైరెక్టర్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి 18 నుంచి 45 సంవత్సరాల మహిళలు అర్హులన్నారు. ఈ నెల 23 నుంచి నెల రోజులు శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం ఉంటుందన్నారు. మెదక్, సంగారెడ్డి జిల్లా వాసులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9490103390, 9490129838పై సంప్రదించాలన్నారు.

◆ దరఖాస్తుల ఆహ్వానం

నారాయణఖేడ్: ఖేడ్ ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్, కామర్స్‌కు సంబంధించి అతిథి అధ్యాపకులుగా నియామకానికి గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. అర్హత, ఆసక్తిగల వారు ఈనెల 18న ఉదయం 9గంటలకు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీకళాశాలలో నిర్వహించే ముఖాముకి, డెమో తరగతులకు హాజరు కావాలని సూచించారు. పూర్తివివరాలకు 7673967514 నెంబరులో సంప్రదించాలని కోరారు.

◆ కఠిన చర్యలు తీసుకోండి

నారాయణఖేడ్: టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాలు లీక్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా.సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. నారాయణఖేడ్‌లోని బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో తరచూ ప్రశ్నాపత్రాలు లీక్ అవుతుండటంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ నేడు క్యాంపస్ సెలక్షన్స్

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో గురువారం డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ ఆధ్వర్యంలో క్యాంపస్ సెలక్షన్స్ ఉదయం 9 గంటలకు నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికుమార్ తెలిపారు. 2022 విద్యాసంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసి 60 శాతం మార్కులు కల్గి, బీఎస్సీలో కెమిస్ట్రీ ఒక సబ్జెక్ట్ పూర్తి చేసిన విద్యార్థులు అర్హులన్నారు.

◆ ప్రతీ గడపకు కాంగ్రెస్

మనూరు(నారాయణఖేడ్): ప్రతీ గడపకు కాంగ్రెస్‌ను తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేశ్ శెట్కార్, సాగర్ శెట్కార్‌లు అన్నారు. బుధవారం నాగల్‌గిద్దలోని ఉట్‌పల్లిలో హాత్ సె హాత్ జోడోలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మణిక్‌రావుపాటిల్, సంజీవ్‌పాటిల్, ఖేడ్ నియోజకవర్గ ఎస్టీ సెల్ నాయకులు నెహ్రూనాయక్, మాజీ జెడ్పీటీసీ రూప్‌సింగ్, జైపాల్‌గౌడ్, అంజిరెడ్డి, హన్మంత్ రెడ్డి, గుత్తి రమేశ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

◆ ప్రతీ ఒక్కరికి నివాసం పొందే హక్కు

సంగారెడ్డి టౌన్: ప్రతీ ఒకరికి నివాసం పొందే హక్కు ఉందని చిల్డ్రన్ కోఆర్డినేటర్ సమీర్ అన్నారు. బుధవారం సంగారెడ్డిలో మేడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ సహకారంతో సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని ఇండ్లల్లో పని చేస్తున్న గృహ కార్మిక సంఘాల కార్మికులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి నివాసం ఉండే హక్కు ఉందన్నారు. వాటిని కల్పించే బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. త

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



పరీక్షకు ఆలస్యంగా వచ్చిన విద్యార్థితో మాట్లాడుతున్న సీఐ వేణుగోపాల్ రెడ్డి



జోగిపేట(అందోల్): బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షకేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసేయించారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పటాన్‌చెరు, జోగిపేట, కోహిర్, కొండాపూర్ తదితర మండలాల్లో పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు పోలీసులు కౌన్సిలింగ్ చేసి ఇంటికి పంపించారు. పటాన్‌చెరు జూనియర్ కళాశాల్లో పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థి చందుతో సీఐ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడగా విద్యార్థి తన ది చందానగర్ అని పరీక్ష రాసేందుకు ఆటోలో వస్తుండగా ట్రాఫిక్ జామ్‌తో పరీక్షకు ఆలస్యమైందని రోదిస్తు సీఐకి చెప్పాడు. దీంతో సీఐ విద్యార్థికి ధైర్యం చెప్పి, మిగిలిన పరీక్షలకు గంట ముందుగానే పరీక్షకు చేరుకోవాలని సూచించారు. పటాన్‌చెరు, అమీన్‌పూర్ మండలాల్లో మొత్తం 11 పరీక్ష కేంద్రాలు ఉండగా అందులో 5569 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 5482 మంది పరీక్షకు హాజరయ్యారు.

సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

రాయికోడ్(అందోల్): ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. రాయికోడ్‌లోని ఐకేపీ భవనంలో ఎంపీపీ మమత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే పేదలకు రూ.3 లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఉపాధి పనుల నిర్వహణను వేగవంతం చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రాయికోడ్‌లో మురికి కాలువల నిర్మాణం, విద్యుత్ సమస్యలు తదితరాలను పలువురు సర్పంచ్‌లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. రాయికోడ్ పీహెచ్‌సీలో అదనపు డాక్టర్, గ్రామాల్లో మరిన్ని సబ్‌సెంటర్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం రాయికోడ్‌లో సీసీ రోడ్డు, మురికి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సమావేశంలో ఎంపీపీ మమత, జెడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున్ పాటిల్, తహసీల్దార్ ప్రభులు, ఎంపీడీఓ వెంకటేశం, ఏఓ అభినాష్ వర్మ, డాక్టర్‌లు శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం



కొండాపూర్(సంగారెడ్డి): మాట్లాడుతున్న ఎంపీపీ మనోజ్‌రెడ్డి

కొండాపూర్(సంగారెడ్డి): మూడు నెలలకోసారి జరిగే మండల సర్వసభ్య సమావేశాలు తూ..తూ మంత్రంగా జరిగింది. బుధవారం కొండాపూర్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశం నామా మాత్రంగానే జరిగింది. బుధవారం సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరు కాలేదు. ఈ సందర్భంగా మారేపల్లి సర్పంచ్ వెంకటేశం గౌడ్, మాచెపల్లి సర్పంచ్ రాములు నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో తాగునీరు లేక పొలాల నుంచి తీసుకురావాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గొల్లపల్లి పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తేర్పోల్ నుంచి మాందాపూర్‌లో పార్వతీ పరమేశ్వర దేవాలయం వరకు మెటల్ రోడ్డు వేశారని, ప్రస్తుతం రహదారికి ఇరువైపుల ఉన్న భూ యజమానులు ఆ బాటను మూసివేశారన్నారు. ఎంఈఓ భీంసింగ్ మాట్లాడుతూ పదోతరగతిలో వంద శాతం ఫలితాలు సాధించే దిశగా విద్యా బోధన కొనసాగుతుందన్నారు. గ్రామాలలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని మల్కాపూర్ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ విద్యుత్ ఏఈ సిద్ధిరాజుకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జయలక్ష్మీ, సర్పంచ్ భాగ్యవతి, మాణయ్య, ప్రకాష్, ఎంపీటీసీలు మమత, గోవర్ధన్ రెడ్డి, కాంతయ్య పాల్గొన్నారు.

చిట్కుల్‌లో ఫ్లెక్సీల వివాదం



మాట్లాడుతున్న నీలం మధు

పటాన్‌చెరు టౌన్: చిట్కుల్‌లో ఫ్లెక్సీల వివాదం చోటుచేసుకుంది. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను పటాన్ చెరు జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగించటంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో మధు అభిమానులు కార్యకర్తలు జీహెచ్‌ఎంసీ కార్యాలయానికి చేరుకొని కమిషనర్‌ను నిలదీశారు. కార్యకర్తలు, అభిమానులు పెట్టిన ఫ్లెక్సీలను తమ పరిధిలో కాని, ముత్తంగి పంచాయతీ పరిధిలోని ఫ్లెక్సీలను తొలగించటం ఎంతవరకు సమంజసమన్నారు. అన్యాయాన్ని అడ్డుకుంటే అరెస్టు చేస్తారా అని నీలం మధు ముదిరాజ్ ఈ సందర్భంగా తీవ్ర ఉద్విగ్నంగా మాట్లాడారు. చిటుకుల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నీలం మధు మాట్లాడారు... డబ్బుతో అన్నింటినీ సాధించలేరని డబ్బుంటే ఇంట్లోనూ బ్యాంకులోనూ దాచుకోవచ్చని ప్రజల అభిమానాన్ని చూడగొనలేరన్నారు. గతంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ, అయ్యప్ప, పడిపూజ, శివోత్సవం తదితర కార్యక్రమాలలో పెట్టిన ఫ్లెక్సీలను చింపేశారని అయినా తమ కార్యకర్తలు సహనంగా ఉంటున్నారన్నారు.

కానుకుంటలో బస్తీ దర్శన్



మాట్లాడుతున్న కార్పొరేటర్ నగేశ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కానుకుంటలో బుధవారం బస్తీ దర్శన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప నగేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బస్తీ వాసులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తానన్నారు. బస్తీ దర్శన్‌లో సమస్యలు తెలుసుకుని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆమె వివరించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బూరుగడ్డ నగేశ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వందశాతం పన్ను వసూలు చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామాల్లో వందశాతం పన్ను వసూలు చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కౌడిపల్లిలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో వందశాతం పన్ను వసూలు చేయాలని, రహదారి వెంట నాటిన మొక్కలకు నీళ్లు పెట్టి సంరక్షించాలని సూచించారు. అర్హులైన కూలీలందరికీ పని కల్పించాలని, విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. అనంతరం ఫీల్డ్‌అసిస్టెంట్లకు సిమ్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



ఐకేపీ కార్యాలయం ఎదుట మహిళల నిరసన

శివ్వంపేట(నర్సాపూర్): చెల్లించిన రుణ వాయిదాలను దారి మళ్లించిన ఐకేపీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మహిళా సంఘల సభ్యులు ఆరోపించారు. బుధవారం ఐకేపీ కార్యాలయానికి గడియ పెట్టి ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. శ్రీనిధి పథకం కింద శివ్వంపేటకు చెందిన 18 మహిళా సంఘాల సభ్యులు 2018లో రుణాలు తీసుకున్నారు. వీరు నెలనెలా చెల్లించిన కిస్తీలకు ఐకేపీ సీఏలు జానకి, బాల్‌రాజ్‌లు రశీదులను కూడా ఇచ్చారు. రుణ బకాయిలు ఉన్నట్టు సంఘాల సభ్యులకు నోటీసులు రావడంతో విషయంపై అధికారులకు ఫిర్యాదు చేశారు. డీపీఎం సురేష్, బ్యాంకు లింకేజీ డీపీఎం నాగరాజు శివ్వంపేట ఐకేపీ కార్యాలయం వద్ద మరోసారి విచారణ చేపట్టారు. శ్రీనిధికి సంబంధించి రూ.7.50లక్షలు, సీఐఫ్ ద్వారా 2.35లక్షలు రుణాలు చెల్లించాల్సి ఉందని అధికారులు లెక్కలు తేల్చారు. డబ్బులు కాజేసిన సీఏలు జానకి, బాల్‌రాజ్‌లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు తెలిపారు.